News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :357 | ఖమ్మం | సోమవారం ఫిబ్రవరి 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే

- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు



ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని... ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు. వివిధ స్కాముల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే పరిస్థితి అర్థమవుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక అని బండి సంజయ్ విమర్శించారు. బీసీల లెక్క పెరగాలి కానీ, ఎలా తగ్గుతుంది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చామో చర్చకు తాము సిద్ధం అని బండి సంజయ్ స్పష్టం చేశారు



# దక్షిణాది ఏకం కావాలె

## మన రాష్ట్రాలపై వివక్ష చూపుతున్న మోదీ

## రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

- డీలిమిటేషన్ తో దక్షిణాదికి నష్టం
- అదే ప్రధాన మంత్రి మోదీ ఎజెండా
- జనాభా నియంత్రణ పాటించడం వల్ల మనం ఎంపీ స్థానాలు కోల్పోతున్నం
- దక్షిణాది గళం విప్పాల్సిన టైం వచ్చింది
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కేరళలోని తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.మోదీ ప్రభుత్వం దక్షిణాది రాష్టాలపై వివక్ష చూపుతోందని, రాజ్యాంగ బద్ధంగా మనకు రావాల్సిన హక్కులు సాధించు కునేందుకు పోరాడుదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ డీలిమిటేషన్ ఇది మోడీ ఎజెండాతో మోడీ ముందుకు సాగుతున్నారని అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షి ణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని చెప్పాడు. పార్లమెంటు స్థానాలు తగ్గుతాయని అన్నారు. కేరళలో ఇవాళ జరిగిన మాతృభూమి ఇంటర్నేషన ల్ ఫెస్టివల్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించడం పల్ల పార్లమెంటు స్థానాలకు గండిపడే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాలు గళం విప్పాలిసిన సమయం వచ్చిందని అన్నారు. తెలంగాణ పూర్తి స్థాయిలో అభివృద్ధి

వివరాలు 2లో..

# తిరుపతి జనసేన ఇంచార్జిపై ఆరోపణలు..

## పవన్ కళ్యాణ్ సంచలన ఆదేశాలు



తిరుపతి జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్ పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పార్టీ చర్యలు ప్రారంభించింది. కిరణ్ రాయల్ పై పార్టీ తరుపు న విచారణకు ఆదేశించింది. అంతేగాక అంతవ రకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. గత కొద్దిరోజులుగా జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ గా ఉన్న కిరణ్ రాయల్ పై ఓ మహిళ ఆరోపణలు చేస్తోంది. కిరణ్ రాయల్ శారీరకంగా వాడుకొని తనను మోసం చేశాడని, కోటి రూపాయలకు పైగా డబ్బులు కాజేసి మోసగించాడని లక్ష్మి అనే మహిళ ఆరోపిస్తోంది. అంతేగాక కిరణ్ రాయల్ తనని ఫోన్ లో బెదిరించిన ఆడియోలు విడుదల చేసి, ఆత్మహత్య చేసుకుంటానని ఆ మహిళ వీడియో సందేశం విడుదల చేసింది. దీనిపై కిరణ్ రాయల్ స్పందిస్తూ.. తనపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేయిస్తున్నారని, క్రిమినల్ లేడీతో నిరాధార ఆరోపణలు

వివరాలు 2లో..

# వరి బోనస్ బోగస్..

## 48 గంటలు కాదు.. 48 రోజులైనా వరి బోనస్ పడుతలేదు

- బోనస్ ఇవ్వక రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- రూ.432 కోట్ల బకాయిలు విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు హరీశ్ బహిరంగ లేఖ



కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 48 గంటలు కాదు.. 48 రోజులైనా రైతులకు బోనస్ డబ్బులు రాలేదని, ప్రభుత్వం, ఉత్తమ్ మాటలు ఉత్తరకుమార ప్రగల్భాలే అయ్యాయని దుయ్యబట్టారు. సన్నవడ్ల బోనస్‌కు సంబంధించిన రూ.432 కోట్ల బకాయిలను

వివరాలు 2లో..

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

## 31 మంది మావోయిస్టుల మృతి

- కొనసాగుతున్న ఎదురుకాల్పులు
- బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ సమీపంలో ఘటన
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం



ఛత్తీస్ గఢ్ లో ఆదివారం ఉదయం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఎదురుకాల్పులు జరగగా 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత 12 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే, ఘటనా స్థలంలో మరిన్ని మృతదేహాలను గుర్తించామని, ఇప్పటి వరకు 31 మంది చనిపోయారని వివరిం చారు.భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఘటనలో పలువురు మావో యిస్టులు గాయపడ్డారని సమాచారం. ఘటనా స్థలం నుంచి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో డీఆర్ జీ, ఎస్టీఎఫ్ బృందాలు

వివరాలు 2లో..



# కులగణన మళ్లీ చేస్తే నేను , కేసీఆర్ పాల్గొంటాం

- బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం
- అనంతరం ప్రెస్ మీట్
- బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు
- బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్

వివరాలు 2లో..

తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా కేసులో..

# నలుగురి అరెస్టు

- సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన 'సిట్' కీలక అడుగు
- ఆధారాలు ముందుపెట్టి ప్రశ్నించిన అధికారులు
- విచారణలో నీళ్లు నమిలిన నిందితులు
- 20 వరకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదులపై నమోదైన కేసులో కీలక అడుగు పడింది. ఉత్తరాఖండ్ రాష్ట్రం రూర్కీలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్, శ్రీకాళహస్తి సమీపంలోని పెనుబాకలో ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్

వివరాలు 2లో..



# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్న ర్ అజయ్ కుమార్ భల్లాకు తన రాజీనామా లేఖను అందజేశా రు. గత కొంతకాలంగా మణిపూర్ లో చెలరేగుతోన్న అల్లర్లు, హింసాత్మక ఘటనలతో బీరెన్ సింగ్ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. అల్లర్లను కట్టడి చేయడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారని

వివరాలు 2లో..

# ఇందిరమ్మ ఇళ్ల ప్రీ-గ్రౌండింగ్ సమావేశాలకు ఏర్పాట్లు



- గ్రామాల్లో లబ్ధిదారులకు నిబంధనల వివరణ
- వారం రోజుల్లో పూర్తి

రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను అధికారులు తయారు చేశారు. ఈ మేరకు ఇళ్ల గ్రౌండింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వివరాలు 2లో..

# దక్షిణాది ఏకం కావాలి.. రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి..

- మొదటి పేజి తరువాయి

చెందుతోందని, 1 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యంగా కార్యా చరణ ప్రారంభించిందని చెప్పాడంతో దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు పదేండ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం 25 వేల కోట్ల పెట్టుబడులే తెచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలల వ్యవధిలో 1.82 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందన్నారు.

తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సపోర్టు చేయకున్నా తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. హైదరాబాద్ ను క్లీనెస్ట్, సేఫెస్ట్, సిటీగా అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు కాలుష్య రహితంగా తీర్చి దిద్దడంలో భాగంగా మూడువేల ఈవీ బస్సులను కొనుగోలు చేశామని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామని, అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఆకర్షించగలిగామని అన్నారు.

**మూడు జోన్లుగా అభివృద్ధి**

తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం చెప్పారు. హైదరాబాద్ రిలేటెడ్ అర్బన్, సెమీ అర్బన్ జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ చుట్టూ పలు జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణమవుతోందని.దానిని ఔటర్ రింగ్ రోడ్డుతో అమసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను నిర్మిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిటిన్స్ ఫార్మా రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టామని... యువతలో ఉన్న నైపుణ్యాలను బయటికి తెచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామని సీఎం వివరించారు.

# వరి బోనస్ బోగస్..

- మొదటి పేజి తరువాయి

వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను ప్రదర్శిస్తూ సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "వరి ధాన్యం కొనుగోళ్లను నిలిపివేసి 50 రోజులు గడిచిపోతున్నాయి. ఇంతవరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాలేదు. రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు ఆ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరగడం దురదృష్టకరం. ఎన్నికల ముందు అడిగిందల్లా ఇస్తామని కోతలు కోసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్నింటికీ కోతలు పెడుతోంది. కందులకు బోనస్ ఇస్తామని చెప్పి కోత కోశారు. రాష్ట్ర రైతులు 10 లక్షల ఎకరాల్లో కంది పంటను సాగుచేస్తే వ్యవసాయ శాఖ మాత్రం 4 లక్షల ఎకరాలలోపు సాగు అయిందని నమోదు చేయడం విడ్డూరం. ప్రభుత్వ తప్పిదానికి రైతులు బలి కావాలా? పొద్దుతిరుగుడు పంట దిగుబడి వచ్చినా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, ఆ రంగంలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హరీశ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, భారాస నాయకులు మనోహర్‌రావు, రాజనర్సు, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి...

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు.

**వివరాలు...**

2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది.

పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు.

బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడంవంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు.

పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది.

కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు.

ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు.

ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి.

గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చినప్పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది.

ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరాయాలు లేకుండా నౌకలు ప్రయాణిస్తాయి.

పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు.

పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రీ-గ్రౌండింగ్ సమావేశాలకు ఏర్పాట్లు

- మొదటి పేజి తరువాయి

అందులో భాగంగా మొదట ఆయా గ్రామాల్లో ప్రీ-గ్రౌండింగ్ సమావేశాల ఏర్పాటుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని ఎలా నిర్మించుకోవాలి, నిర్మాణ సామగ్రి సరఫరా, ఇతర అనుమానాలను ఇందులో నివృత్తి చేయనున్నారు.

వివరించనున్న అంశాలు

ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. మరోచోట కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తారు.

ముగ్గు పోసిన తర్వాత గ్రామ కార్యదర్శికి సమాచారం అందిస్తే క్షేత్రస్థాయికి వచ్చి ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేస్తారు.

కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది.

ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు. పునాది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో భాగంగా రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయనుంది.

ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కూపన్లను తహసీల్దార్/ఆర్డీవో ద్వారా అందించనున్నారు.

సిమెంటు, స్టీలు వంటి సామగ్రిని హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా తక్కువ ధరకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో ఏఈ/ఎంపీడీవోలు పర్యటించి ఇంటి నిర్మాణం పూర్తయిన దశను బట్టి లబ్ధిదారుడికి జమ చేసే నగదు కోసం సిఫార్సు చేస్తారు.

ఇప్పటికే అక్కడక్కడ ప్రీ-గ్రౌండింగ్ పూర్తి కాగా, మిగతా గ్రామాల్లో ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**21 నియోజకవర్గాల్లో వెయ్యికిగా మంజూరు**

ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో 21 నియోజకవర్గాల్లో వెయ్యికిపైగా ఇవ్వనుంది. అత్యధికంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లను అందించనుంది. మంథనిలో 1,952, బోథ్ 1,538, పరకాల 1,501, హుస్నాబాద్ 1,381, సిర్పూర్ 1,324, దుబ్బాక 1,271, పరిగి 1,264, బెల్లంపల్లి 1,206 జహీరాబాద్ 1,205, పెద్దపల్లి 1,198, కోదాడ 1,152, చొప్పదండి 1,121, పినపాక 1,113, దేవరకొండ 1,091, ములుగు 1,080, ఆసిఫాబాద్ 1,067, కొడంగల్ 1,046, అందోలు 1,040, తుంగతుర్తి 1,014, గజ్వేల్‌లో 1,001 ఇళ్లను అందించనున్నారు. మిగతా నియోజకవర్గాల్లో వెయ్యిలోపే ఎంపిక చేశారు.

# తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా కేసులో.. నలుగురి అరెస్టు

- మొదటి పేజి తరువాయి

లిమిటెడ్ సీఈవో అపూర్వ చావడా, తమిళనాడు రాష్ట్రం దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఎండీ డా.రాజు రాజశేఖరన్‌లను సిట్ అధికారులు ఆదివారం సాయంత్రం తిరుపతిలో అరెస్టు చేశారు. రాత్రి 10.30కు రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి నివాసంలో నిందితులను ప్రవేశపెట్టారు. వారికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. ఈ కేసులో ఇవే తొలి అరెస్టులు. వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదుపై గతేడాది సెప్టెంబరు 25న తిరుపతి తూర్పు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఏపీ పోలీసు అధికారులతో ఏర్పాటైన సిట్ ఇటీవల దర్యాప్తు ముమ్మరం చేసింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, ఇతర సభ్యులు.. గత మూడు రోజులుగా వైష్ణవి డెయిరీకి చెందిన డ్రైవర్లు, తితిదే సిబ్బందిని విచారించారు. అక్కడ వెల్లడైన సమాచారం ఆధారంగా విపిన్ జైన్, పొమిల్ జైన్, అపూర్వ చావడా, రాజు రాజశేఖరన్‌లను ఆదివారం విచారణకు పిలిపించి ప్రశ్నించారు.

**తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు..**

ఏఆర్ డెయిరీ పేరుతో శ్రీవైష్ణవి డెయిరీ ప్రతినిధులే తితిదేకు నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్నట్లు సిట్ తేల్చింది. ఏఆర్ డెయిరీ పేరును ముందుపెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు, ఇతర పత్రాలు ఉపయోగించి టెండర్లలో పాల్గొన్నట్లు గుర్తించింది. అసలు భోలేబాబాకూ భారీ ఎత్తున నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని, ఆ సంస్థ మిగతా చోట్ల సేకరించి సరఫరా చేసిందని గుర్తించింది. వీటిపై సిట్ అధికారులు వేసిన ప్రశ్నలకు డెయిరీ ప్రతినిధులు సమాధాన మివ్వలేదు. భోలేబాబా నుంచి కిలో నెయ్యి రూ.355కు కొనుగోలు చేసి శ్రీవైష్ణవి డెయిరీ ఏఆర్ డెయిరీకి రూ.319. 80కి సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఎక్కువ ధరకు కొని తక్కువ మొత్తానికి సరఫరా చేయడం ఎలా సాధ్యం? కల్తీ చేయలేదా? అని విచారణలో ప్రశ్నించగా, డెయిరీ ప్రతినిధు లు స్పందించలేదని సమాచారం. ఆయా డెయిరీల ఉత్పత్తి సామర్థ్యం ఎంత? వారు ఎక్కడి నుంచి పాలు సేకరిస్తున్నారు? తదితర వివరాలు సిట్ అధికారులు రాబట్టారు. తితిదేతో ఏఆర్ డెయిరీ ఒప్పందం చేసుకుంటే శ్రీవైష్ణవి డెయిరీ నుంచి ఎందుకు సరఫరా చేశారు? మార్కెట్‌లో కిలో నెయ్యి ధర కనిష్ఠంగా రూ.500కు పైగా ఉంటే రూ.320కే సరఫరా చేస్తామని ఎలా ఒప్పందం చేసుకున్నారు? తదితర అంశాలపై సిట్ అధికారులు వివరాలు రాబట్టారు.

**జంతువుల కొవ్వు ఉన్నట్లు నివేదిక**

రూ.319.80కి కిలో చొప్పున 10 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఏఆర్ డెయిరీకి వైకాపా హయాంలో టెండరు కట్టబెట్టారు. గతేడాది జూన్ నుంచి ఆ సంస్థ నెయ్యి సరఫరా మొదలుపెట్టింది. జులై 6, 17 తేదీల్లో పంపించిన 4 ట్యాంకర్లలోని నెయ్యి నాణ్యత సరిగ్గా లేదని, కల్తీ జరిగిందని గుర్తించిన తితిదే.. వాటిని పరీక్షించేందుకు గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ కాఫ్ ల్యాబ్‌కు పంపించింది. ఆ శాంపిళ్లలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. దీనిపై విచారణకు తొలుత రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసింది. తర్వాత గత అక్టోబరులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ పోలీసు శాఖ నుంచి ఇద్దరు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఒకరితో బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ ప్రస్తుతం విచారణ జరిపి నలుగురిని అరెస్టు చేసింది.

**ఉత్తరాఖండ్ నుంచి ఏపీకి సరఫరా**

'రూ.319.80కి కిలో చొప్పున నెయ్యి సరఫరా చేసేలా తమిళనాడులోని ఏఆర్ డెయిరీ సంస్థ తితిదేతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థకు భారీగా నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేదు. శ్రీకాళహస్తి సమీపంలోని పెనుబాక వద్ద ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి నెయ్యి కొనుగోలు చేసి సరఫరా చేసింది. అలాగని ఆ నెయ్యి వైష్ణవి డెయిరీలోనూ ఉత్పత్తి కాలేదు. ఆ సంస్థ తిరుపతికి 2,300 కి.మీ. దూరంలోని, కల్తీ నెయ్యి మాఫియాకు పెట్టింది పేరైనా ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఉన్న భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేసి, ఏఆర్ డెయిరీకి ట్యాంకర్లలో సరఫరా చేసింది. అవే ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ వేరే ఇన్‌వాయిస్ నంబర్లతో తిరుమలకు పంపించింది' అని సిట్ దర్యాప్తులో తేలింది.

ఈ అంశాలపై సిట్ అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులను ప్రశ్నించగా వారు సరైన రీతిలో సమాధానాలు చెప్పలేదు. వీటికి సంబంధించిన ఇన్‌వాయిస్‌లు, ఈ-వే బిల్లులు, ట్యాంకర్ల టోల్ బిల్లు రసీదులు, ఇతర వివరాలన్నింటిని సిట్ అధికారులు ఆధారాలతో సహా చూపిస్తూ ప్రశ్నించగా, డెయిరీ ప్రతినిధులు నీళ్లు నమిలారు. విచారణకు ఏ మాత్రం సహకరించకపోవడంతో వారిని సిట్ అరెస్టు చేసింది.

# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

విపక్షాలు ఫైర్ అవుతున్నాయి.మరో వైపు కాంగ్రెస్ కూడా బీరెన్ సింగ్ పై ఫిబ్రవరి 10 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఫిబ్రవరి 8న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిషా,పలువురు అగ్రనేతలను కలిశారు. అగ్ర నేతల భేటీ అనంతరం బీరెన్ సింగ్ రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 9న తన పదవికి రాజీనామా చేశారు..

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

## 31 మంది మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

ఆ చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడపడుతున్నాయి. ఇటీవల ఒడిశా-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. కుల్హాడీఘాట్ లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. తాజాగా ఆదివారం చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో బీజాపూర్ జిల్లాలో 31 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తిరుపతి జనసేన ఇంచార్జిపై ఆరోపణలు..

- మొదటి పేజి తరువాయి

చేయిస్తున్నారని అన్నారు. అలాగే ఆ లేడీ తనకు కోటి రూపాయలు ఇచ్చినట్లు ఎక్కడా ఆధారాలు లేవని, ఇదంతా వైసీపీ నేత భూమన అభినయ్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయం అని మండిపడ్డారు. అనంతరం బాధిత మహిళతో కిరణ్ రాయల్ సన్నిహితంగా ఉన్న వీడియో బయటకి వచ్చింది. దీనికి సంబంధించిన ఆడియో, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నారు. దీంతో జనసేన అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది.కిరణ్ రాయల్ పై వస్తున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన జరపవలసిందిగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ) కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారని పార్టీ ప్రకటన విడుదల చేసింది. తదుపరి పార్టీ ఆదేశాలు వెలువడే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండవలసిందిగా నిర్ణయించింది. అంతేగాక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించి, సమాజానికి ప్రయోజనం లేని వ్యక్తిగత విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలకు, నాయకులకు.. పార్టీ అధ్యక్షులు స్పష్టం చేశారని, చట్టానికి ఎవరు అతీతులు కారని, చట్టం తన పని తాను చేస్తుందని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లేఖ విడుదల చేసింది.

# బీఆర్ఎస్ తో స్నేహం చేయడమే ఆప్ ఓటమికి కారణం

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లాంటి పార్టీతో స్నేహం చేయడం వల్లే ఢిల్లీలో ఆప్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ ఎప్పుడో కోల్పోయిందని, ఆ పార్టీ నేతలు ఓసారి గతంలోకి చూసుకుంటే బాగుంటుందని కడియం శ్రీహరి హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులను చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. అప్పుడుఫిరాయింపులు ప్రోత్సహించి, ఇప్పుడు శుద్ధపూసల్లా మాట్లాడితే సరిపోతుందా? అని విమర్శించారు. మీరు చేస్తే సంసారం... మరొకరు చేస్తే వ్యభిచారమా? అని నిలదీశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు విచారణలో ఉందని... దీనిపై ఎలాంటి తీర్పు వచ్చిన పాటిస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఉప ఎన్నిక వస్తే ధైర్యంగా ఎదుర్కొంటానని అన్నారు.

# కులగణన మళ్లీ చేస్తే నేను , కేసీఆర్ పాల్గొంటాం

కులగణన తప్పుల తడక, అశాస్త్రీయం ..మళ్లీ రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్ లో బీసీ నేతలతో సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. శాస్త్రీయంగా కులగణన రీ సర్వే చేస్తే..కేసీఆర్ తో సహా తామంతా పాల్గొంటామన్నారు. బీసీలను తక్కువ చేసి చూపించడంపై బీసీలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. బీసీలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ బీసీ బహిరంగ సభ పెడతామని చెప్పారు కేటీఆర్. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ పెట్టిన చోటనే బీసీ బహిరంగ సభ పెడతామని అన్నారు కేటీఆర్.ఆనాడు కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేతోనే బీసీల లెక్క సరిగా తేలిందని చెప్పారు కేటీఆర్. ఇన్నేండ్లైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. 42 శాతం బీసీ డిక్లరేషన్ చెప్పినటువంటి కాంగ్రెస్ అందుకు కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్సేనని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము 34 సీట్లు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకున్నాం.. 34 సీట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ 19 ఇచ్చిందన్నారు కేటీఆర్.

# తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్

జనసేన నేత కిరణ్ రాయల్... ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సదరు మహిళ కిరణ్ రాయల్ పై తీవ్ర ఆరోపణలు కూడా చేసింది. ఈ నేపథ్యంలో, కిరణ్ రాయల్ ను జనసేన పార్టీ అధికారిక కార్యకలాపాలకు దూరంగా ఉంచింది. కాగా, కిరణ్ రాయల్ పోలీసులను ఆశ్రయించారు. తన ఫోన్ డేటాను తస్కరించి తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అనంతరం కిరణ్ రాయల్ మాట్లాడుతూ, వైసీపీ నేతలు బెదిరింపులతో తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలతో దుష్ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా పోలీసులకు తెలియజేశానని వివరించారు. ఎప్పుడో పదేళ్ల కిందట సమసిపోయిన వ్యవహారాన్ని ఇప్పుడు తెరపైకి తెస్తున్నారని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని మండిపడ్డారు. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నానని వెల్లడించారు. తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని వెల్లడించారు.

# నేడు గిరిజన దర్బార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 09,** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కొరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి.

● యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్.



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) ఫిబ్రవరి 9:**చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో వున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మౌనిక రమేష్ గౌడ్ గారు నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్, పబ్బు శేకర్ గౌడ్, బండి రాజు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి గౌస్ ఖాన్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్, చౌట లింగం గౌడ్, నెల్లి గణేష్, గట్టు సాయి, మండల ప్రధాన కార్యదర్శులు వర్కాల రాము, మోట మహేందర్, ఆవుల రాజు, ఏలే మురళీకృష్ణ, పబ్బతి వెంకటేశం గౌడ్, సామకుర మధు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ కార్మిక సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన హరి ప్రసాద్ కి గణ సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**కొన్ని రోజుల క్రితం సారపాక లోని ఐటిసి కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన కనకమేడల హరి ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపాడు లో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం తెలుగుదేశం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ సభ్యులు నరసింహులుని, కనకమేడల హరిప్రసాద్ ని, పోటు రంగారావు ని శాలువాలతో సత్కరించి గజమాల తో సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఐటీసీ కార్మికులు తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భద్రాచలం నుంచి సన్మానం చేసిన వారిలో తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీనివాస్, తాల్లూరి చిట్టిబాబు, రమేష్, కోటి వెంకటేశ్వర్లు, కొడాలి చంటి, తదితరులు ఉన్నారు.

# పరీక్షలు అంటే ఆందోళన వద్దు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఫిబ్రవరి 09,** విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.ఆదివారం కొత్తగూడెంలోని అంబేద్కర్ భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల కు ప్రశాంతంగా చదువుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా సిద్ధపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న 40 రోజుల సమయం మంచి సమయమని సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నపత్రాలు విశ్లేషించుకోవాలని, పాఠ్యాంశాలు మరొకసారి పునఃశ్చరణ చేసుకోవాలని, అయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేశారు.




ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిని ఇ.ఇందిర, మరియు విషయ నిపుణులు మీరా హుస్సేన్, బిఎస్ఎన్ రెడ్డి, మోహన్ రావు, సైదులు, సైకాలజీ నిపుణులు వెంకటేశ్వర బాబు, మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి లో 4వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 09,** పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన మరియు అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహోత్సవములు తేది 06.02.2025 న ప్రారంభించ బడినవి. 4 వ రోజు ప్రతిష్టా మహోత్సవము లో "గణపతి పూజ, కర్మణ: పుణ్యాహవచనము, పంచామృతపంచగవ్య అధివాసము, మూలమంత్ర హోమములు నిర్వహించినారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమపూజ నిర్వహించినారు. మధ్యాహ్నం చండీహోమం సాయంత్రం సంబర హోమమలు, అంగహోమములు, ధాన్యాధివానము, పుష్పాధివానము, హిరణ్యాధివానము, శయ్యాధివాసము, నీరాజన మంత్రపుష్పం చత్వుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. ఇట్టి పూజ కార్యక్రమములను బ్రహ్మశ్రీ అవధానుల శివ సంతోష్ కుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

అదేవిధంగా రేపు అనగా తేది: 10.02.2025 రోజున ఉదయం 8-30 గంటలకు గణపతి పూజ, కర్మణ: పుణ్యాహవచనము, అధివాసము హోమము, గర్తన్యాసము, ధాతున్యాసము 9-00 గంటలకు శ్రీ నూతక్కి శ్రీనివాసరావు - రాజకుమారి దంపతులచే నిర్మించబడిన కళ్యాణ మండపం మరియు అన్నదాన సత్రముల ప్రారంభము, 11-30 ని?లకు స్థిరమంత్ర, విగ్రహ శిఖర ప్రతిష్ట, తదనంతరం కళాన్యాసం, కళాప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం, దృష్టి కుంభం, ధేను దర్శనం, మధ్యాహ్నం 12-15 ని?లకు అమ్మవారి ఆలయము నందు పంచమ పుష్కర (షష్టాబ్ది) మహాకుంభాభి షేక మహోత్సవము జరుపబడును. అనంతరం మహాపూర్ణాహుతి, వషక్షత్సర్జనం, అవబృదం, మహదాశీర్వచనం, వండితసత్కారం అనంతరం మహా అన్నదానము. సాయంత్రం ప్రత్యేక కళ్యాణవేదికపై "శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవము" నిర్వహించబడును అని తెలిపారు.

## ఎస్సీ కాలనీ విగ్రహం వద్ద సిమెంటు బాలల్లు ఏర్పటు దాత పరంజ్యోతి

**ఫిబ్రవరి 09 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలో ఆదివారం నాడు ఎస్సీ కాలనీ లింగమయ్య విగ్రహాల వద్ద సిమెంటు బెంచీలు ఏర్పాటు.

చేగుంట.. చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ లింగమయ్య విగ్రహం వద్ద ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి కాలనీవాసుల కోరిక మేరకు రెండు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు అయిత పరంజ్యోతి కి ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాముల, , కర్న రాములు, సిరిగోజి స్టాలిన్ నర్సింలు,



సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి రమేష్, సిరిగోజి దుర్గయ్య, సిరిగోజి రవి,, సోమ అనిల్, లుక్క సంతోష్, కళ్యాణ్, కర్నే సత్తెమ్మ, సిరిగోజి లక్ష్మి, రామ్ చరణ్, కార్తీక్, శివ తదితరులు ఉన్నారు

## వైభవంగా అక్షరాలతోవ వార్షికోత్సవం

**కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం**

**విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి 9 :**

ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్‌హాల్‌లో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథల, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైర్డ్ హెచ్‌ఎం, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం ఛైర్మన్ స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో పరిశ పుల్లయ్య, భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మార్పులను గమనిస్తూ పీడితుల పక్షాన నిలిచే కవిత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించే రచనలు రావాలన్నారు. సామాన్యుల పక్షాన కవిత్వ నిలవాలన్నారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాల తోవ సాహిత్య సంస్థను అభినందించారు. జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్‌ను బలపరుస్తూ కవిత్వం రావాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని బలపరచాలన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సైదులు ఐనాల మాట్లాడుతూ నేర్చుకోవడం, నేర్పడం కవులు చేయాలన్నారు. కవులను ప్రోత్సహిస్తూ ఏడేళ్లుగా అక్షరాల తోవ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాళ్లూరి లక్ష్మీ, ప్రముఖ రచయిత, గాయకుడు యోచన మాట్లాడుతూ అక్షరాలతోవ సాహిత్య సేవను విశ్లేషిస్తూ అభినందించారు. ప్రముఖ సినీ దర్శకులు కొత్తపల్లి శేషు తన ప్రసంగంతో సభను అలరించారు. తెలుగు భాషా గొప్పతనం, అక్షరాల తోవ సాహిత్య సేవను కొనియాడుతూ వినిపించిన కవిత అందరినీ ఆకట్టుకుంది. విజేతల కథల, కవితలతో రూపొందిన పుస్తకాన్ని రాచమల్ల ఉపేందర్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అక్షరాల తోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావును సన్మానించారు. రెండు తెలుగు రాష్ట్రాల లోనుండి వచ్చిన కథ కవిత విజేతలు స్పందన సభికులను ఆకట్టుకుంది.. అనంతరం కథల, కవితల విజేతలకు పురస్కారం అందచేశారు. ప్రముఖ గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ల శ్రీనివాస్, పొట్టేటి వెంకట్రామయ్య, సీత్లానాయక్ గీతాలు అందిరనీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, ప్రముఖ కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, ఇబ్రహీం నిర్గుణ్, పెద్దోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువతకు ఆదర్శం ముదిగొండ వినయ్.

-డాక్టర్ జమల్ ఖాన్.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,**యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు, ప్రమాద బారిన పడిన ఎంతో మందిని రక్షించి, సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొన్ని పుట్టిన ఊరికి గుర్తింపు తెస్తున్న యువకుడు ముదికొండ వినయ్ అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, డాక్టర్ జమాల్ ఖాన్ అన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ముది కొండ వినయ్ చేసిన సేవలకు గాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ఆదివారం వినయ్ ను దూ శాలువా తో సన్మానించారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, అయిత పరంజ్యోతి



**ఫిబ్రవరి 09 (సీ కే న్యూస్) చేగుంట :**
మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గల శుభమస్తు ఫంక్షన్ హాల్లో జరిగిన జలాల్ పూర్ శంకర్-లక్ష్మి కూతురు నిశ్చితార్థం వేడుకల్లో కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,ఈ కార్యక్రమం లో సిద్ధిరాములు,సంతోష్, పూర్ణచందర్,రఘు పంతులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు మోడీకే మద్దతు.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ, మీడియాతో మాట్లాడుతూ,
ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపారని అన్నారు.
అవినీతితో ఢిల్లీ రాజకీయాలను కలుషితం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక...





**బాలిశెట్టి సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక కార్యక్రమం.**

**పదవ తరగతి 1979-1980 కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల.**

**మరణించిన పూర్వ ఉపాధ్యాయులకు విద్యార్థులకు శ్రద్ధాంజలి.**

**మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ పాల్గొన్నారు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 09,

కొత్తగూడెం కూలీ లైన్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు 1979- 1980 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విద్యానగర్ కాలనీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ బ్రహ్మానంద రావు రవి బాలన్ కేతన్ హెచ్ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కొరకు ముందుకు వచ్చిన బాలిశెట్టి సుందర్ రాజ్ ఈశ్వరయ్య గోపి గోపీనాథ్ శ్యాంసుందర్ ఎంతో కష్టపడి వివిధ జిల్లాలలో ఉన్న చిరకాల చిన్ననాటి మిత్రులను అందరిని ఒకటి చేయాలని తపనతో గత కొన్ని రోజులుగా ఎంతో కష్టపడ్డారు దాని ఫలితంగానే నేడు 9వ తారీకు ఫిబ్రవరి ఆదివారం ఇక్కడ ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు దాదాపు 80 మంది వివిధ ప్రాంతాల నుండి రావడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకటిగా చేసి ఒక దగ్గర కలుసుకునే వరకు కష్టపడ్డ అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వారి అనుభవాలను సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరణించిన ఉపాధ్యాయులను విద్యార్థులను జ్ఞాపకం చేసుకుంటూ వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తూ వివిధ పదవులు ప్రజాసేవలో ఉన్న వారు వారి వారి అనుభవాలను వారి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభూతులను అందరితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు ఇప్పటికీ దృఢంగా ఉన్నారని నేటి విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని మీరు వారందరినీ మంచి మార్గంలో మంచి ఆరోగ్యంగా ఉండేలా చూడాలని వారన్నారు. మీ శేష జీవితాలను ఆధ్యాత్మికత లో ను సమాజ సేవలోనూ పర్యావరణ పరి రక్షణలోనూ పిల్లలను మంచి మార్గంలో పెంచుతూ మంచి ఉన్నత విలువలతో జీవించాలని అనాధలకు సేవ చేయాలని అనాధలను ఆదుకోవాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివిధ జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి విద్యార్థి విద్యార్థినిలు వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు....

# రైతుల ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం......

- దేవిబెట్ట లో ఒంగోలు ఎద్దుల బండలాగు పోటీలు ప్రారంభించిన...
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి.
- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన దాతలు.
- దేవిబెట్ట లో ఒంగోలు ఎద్దుల బండలాగు పోటీలు ప్రారంభం

ఎమ్మిగనూరు గ్రామీణ, సి కే న్యూస్,రైతుల ఆనందం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగ్వర రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు మండలం దేవిబెట్ట గ్రామంలో శ్రీ రంగస్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర సహకారంతో ఎమ్మిగనూరు మండల టిడిపి నాయకులు దేవిబెట్ట సోమేస్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు ఎద్దుల బండ లాగు పోటీలు ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ రంగస్వామి ఆశీర్వాదం తో ప్రజలు సుఖ సంతోషాలు తో ఉండాలని అన్నారు. నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. వ్యయ ప్రయాసలు తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నాయకులు సోమేశ్వర రెడ్డి తో కమిటీ నిర్వాహకులను అభినందించారు.అంతకముందు బీవీ జయనాగేశ్వర రెడ్డి స్వామి వారి కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఒంగోలు ఎద్దులపోటీలు హెూరా హెూరీ గా సాగిన బండలాగుడు విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన దాతల విజేతలైన 4 పల్ల వృషభ రాజుల యాజమాన్యం కు బహుమతులు అందజేశారు. మొదటి విజేత గద్వాల జిల్లా గట్టు మండలం లింగాపురం గ్రామానికి చెందిన సురేంద్ర కు 30 వేలు అందజేశారు.2 వ విజేత కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం పందిర్లపల్లె గ్రామానికి చెందిన చాంద్ బాషా,మూడవ బహుమతి నంద్యాల జిల్లా సంజమాల మండలం కానాల కు చెందిన రొసిగార్ల సుంకన్న లకు 20 వేలు,నాలుగవ బహుమతి మంత్రాలయం మండలం,చౌటుపల్లి హనుమంతు 15 వేలు, ఐదవ బహుమతి ఎమ్మిగనూరు మండలం, గుడికల్ గ్రామానికి చెందిన ఆకుల మంగయ్య 8వేలు, ఆరవ బహుమతి పెద్దకడబురు మండలం, పెద్దతుంబళం గ్రామానికి చెందిన ఎం. రాముడు 6 వేలు,ఏడవ బహుమతి ఆస్పరి మండలం,వలగొండ గ్రామానికి చెందిన ఆంజనేయ 5వేలు,ఎనిమిదివ బహుమతి మంత్రాలయం మండలం, సుంకేశ్వరి గ్రామానికి చెందిన చాకలి రాములమ్మ 3 వేలు రూపాయలను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎద్దుల బండలాగు పోటీల నిర్వాహకులు కందనాతి బోయ కేశన్న, అయ్యలప్ప, కురువ మల్లయ్య, నాగరాజు గౌడ్, వి శ్రీనివాసులు స్వామి, ఆర్ లక్ష్మీకాంత రెడ్డి ,మహదేవ్ స్వామి, వి చంద్రప్ప, చిన్న తాయప్ప, పీ సోమేష్, రాయంకీ వేమారెడ్డి, వీ రాముడు, సోగనూరు జగదీష్,బోయ రాఘవేంద్ర,కే జగదీష్ కుమార్,మాజీ సర్పంచ్ వీ నరసింహా రెడ్డి తో పాటు గొల్ల మల్లికార్జున పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎమ్మెల్యే పనితీరు దొ చుకోవడం దోచుకోవడమే...

- అభివృద్ధి మాత్రం చేసింది శూన్యం.....
- బి ఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



యాచారం సి కే న్యూస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. అదివారం యాచారం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డెన్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈన మావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోన పూరిత వాగ్ధానాలతో గద్దెక్కిన కాంగ్రేస్ ప్రభుత్వం హామిలను అమలు చేయడంలో నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ పనితీరు పట్ల నియోజకవర్గ ప్రజలతో పాటు సొంతపార్టీవారే అనంతృప్తిగా ఉన్నారని తెలిపారు.. ఎంఎల్ కు దోచుకోవడం దాచుకోవడమే తెలుసని ఎద్దేవా చేశారు. ఫార్మాసిటి విషయంలో నేను ఎలాంటి తప్పుచేయలేదన్నారు. అప్పుడు, ఇప్పడు ఒకే విధంగా ఉన్నానని పెర్కోన్నారు. అప్పటి ప్రభుత్వం నిర్ణయం మేరకు వనిచేశానన్నారు. రైతులందరికి న్యాయంఎ చేయడానికి కృషి చేశానని పెర్కోన్నారు.. రైతులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఎంఎల్ ప్రభుత్వం నిర్ణయించిన పార్మాటులో సర్వే చేయించకుండా సోంతఫార్మాటులో సర్వేచేయిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామిలను అమలు చేయకుండా వూటకా మాట మాట్లాడుతూ వబ్బం గడుడవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తీరు పట్ల ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రేస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామని ప్రజలు భాదపడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.. అధికారులు, పోలిసులను కాంగ్రేస్ పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. రైతుబండ్, రైతు భీమా, ఊసే లేదని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్. ముఖ్యమంత్రి సహయనిధి చెక్కులు పేదలకు అందడం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి, జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలు అత్యధికంగా గెలుచుకోవాలన్నారు. అంధుకు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చభాష, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, సహకార సంఘం చైర్మేన్ తోటిరెడ్డి రాజేందర్రెడ్డి, వైస్ చైర్మేన్ కారింగ్ యాదయ్య, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, కొండాపురం కళమ్మ, నాయకులు రాజనాయక్, చిక్కుడు గుండాలు, శంకర్నాయక్, యాదయ్యగౌడ్, లిక్కి నర్సింహ్మారెడ్డి, వరికిషన్ రెడ్డి, మండలి గోపాల్ మాజీ సర్పంచ్లు హబిబుద్దిన్. జగదిస్, బండిమిది కృష్ణ, కాజుమోహినుద్దీన్, బోల్లంపల్లి వెంకటేశ్, అడాల గణేశ్ తదితరులు పాల్గోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు డేగల అంజయ్య యాదవ్.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 9.

వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశం లో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వలిగొండ మండలం పరిధిలోని 37 గ్రామలల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచ్ లు గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పని చేయాలనీ

సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ రిజర్వేషన్ వార్డులు రిజర్వేషన్ ఎవరికీ వచ్చిన సరే గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ.

మన ప్రియతమ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడుగు జా డలో పని చేసి మెజార్టీ సర్పంచ్ లను గెలిపించి మన ఎమ్మెల్యే చేతులో పెట్టాలనీ.

అప్పుడు మన గ్రామలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు, ఈ సమావేశం లో కందుల శేఖర్ కొలిచేలిమి మల్లేష్ చిట్యాల స్వామి ఈరబోయిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి.

**మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ టేకుల సోమారం గ్రామం.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 9. రేఖల ప్రభాకర్, మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని.

ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటామని అన్నారు.

# సెల్ఫీ వీడియో విడుదల చేసిన యువతి.

- తనకు న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో లో పోలీసులను కోరిన యువతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 09,భద్రాచలం పట్టణం లోని మెడికల్ కాలనీ కి చెందిన భరణి వెంకట కార్తీక్ అనే యువ న్యాయవాది తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన యువతిని నేనే అని ఎట్టకేలకు సదరు యువతి ఆదివారం సాయంత్రం ఒక సెల్ఫీ వీడియో ను విడుదల చేసింది. అందులో తనకు కార్తీక్ తో పరిచయం ఎలా ఏర్పడింది, తనను కార్తీక్ పెళ్లి చేసుకుంటానని ఎలా మోసం చేసాడు, తదుపరిగా యువతి జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి జరిగిన విషయాన్ని వివరించినట్లుగా తెలిపింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం భద్రాచలం టౌన్ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని తెలియజేసానని, అనంతరం కార్తిక్ ను టౌన్ పోలీసులు స్టేషన్ కి పిలిపించి జరిగిన విషయం పై వివరణ కోరి. ఇరువర్గాలు మాట్లాడుకొని విషయాన్ని సెటిల్ చేసుకోవాలని టౌన్ సీఐ తెలిపారని. పోలీసులు విషయాన్ని సెటిల్ చేసుకోమని చెప్పినప్పటి కి కార్తిక్ అందుకు భిన్నంగా వ్యవహారిస్తూ ముందేమో పెళ్లి చేసుకుంటానని చెప్పి, మొహం చాటేస్తా నేను పెళ్లి చేసుకోను.. నీకు ఇష్టం వచ్చింది చేసుకో అని కార్తిక్ సదరు యువతీతో తెగించి చెప్పాడని, అందుకే తాను కూడా విసిగి పోయి టౌన్ పోలీస్ స్టేషన్ లో కార్తిక్ పై ఫిర్యాదు చేసానని, అదే రోజు పోలీసులు కేసు నమోదు చేసారని, కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న కార్తిక్ పరరాయ్యాడని, వీలైనంత త్వరగా పోలీసులు కార్తిక్ ను పట్టుకొని తనకు న్యాయం చేయాలంటూ అని ఆ వీడియోలో తన బాధను, ఆవేదనను వెళ్ళగక్కింది.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్...



ఇబ్రహీంపట్నం, సి కే న్యూస్ శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండెమోని జయమ్మ, మంచల్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషయ్య, సెక్రటరీ రమేష్ ముదిరాజ్, మంచాల మండల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శిల్ప, డైరెక్టర్ వెంకటేష్, మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్ గౌడ్, రమాకాంత్ రెడ్డి, అనంగల యాదయ్య, మండల నాయకులు నరేందర్ రెడ్డి, చీమల జంగయ్య, బుగ్గ రాములు, చంద్రయ్య, మాసయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, బుగ్గరాములు, లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, సురేష్, కుమార్, రాజు గౌడ్, మంతాని శివ, తావిటి యాదగిరి, గోపాల్ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, జిలముని శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, మంచాల మండల ప్రెసిడెంట్ రాఘవ కురుమ, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్, రావుల నాగరాజు, ప్రభాకర్, కిషోర్, శివకుమార్, టిల్లు మధు, బురాన్, వంశీ, నరేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి:చింతల సాయిలు



చౌటుప్పల్. సి కే న్యూస్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సన్నాహ సమావేశంను చౌటుప్పల్ మండల కేంద్రంలోని కైతపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్ధం చింటూ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలం కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచార్జిగా చింతల సాయిలు, మాజీ ఎంపీటీసీ గోపి సుధాకర్, మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య లు పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పథకం, గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ లు, త్వరలో రాబోయే వృద్ధాప్య వికలాంగుల పెన్షన్స్ ఇంకా అనేక పథకాలు గురించి ప్రతి ఓటర్ కు కార్యకర్తలు వివరంగా చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థిని ఎన్నికలలో నిలబెట్టిన ఆ అభ్యర్థిని మనమంతా కలిసికట్టుగా కృషి చేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాండగట్ల వెంకటరెడ్డి, తగరం నాగరాజు, గోపి మహేష్, ముద్ధం పర్వతాలు, పక్కిర్ రాంరెడ్డి,కందగట్ల నర్సిరెడ్డి, వెల్మ మధుసూదన్ రెడ్డి, గోపి, మురళీ, గోపన బోయిన రాములు, తగరం నరహరి, శ్రీశైలం, పక్కీర్ అంజిరెడ్డి, ముద్దాం మల్లేష్, తగరం వెంకటేశ్, గుడ్డెటి యాదగిరి, కొల్కులపల్లి ప్రవీణ్, కొమ్ము నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డిపోకు తొలి విడతగా 45 కాలుష్య రహిత బస్సులు..

● డిపో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత..



ఎల్బీనగర్, సి కే న్యూస్హయత్ నగర్ డిపోకు తొలి విడతగా 45 ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను కేటాయించడం జరిగిందని డిపో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 45 ఎలక్ట్రిక్ మెట్రో బస్సులను 1వి, 156వి, 158ఎఫ్/వి,156/299, 290%ఖ%, 290, 290/299 రోడ్లలో నడుపుతున్నామని తెలిపారు. ఈ బస్సులను పర్యావరణాన్ని కాపాడే ఉద్దేశంతో వాతావరణన్ని కాలుష్యం కాకుండా, కాలుష్య రహిత ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించాలని ఉద్దేశంతో నడపడం జరుగుతుందన్నారు. ఈ బస్సులలో ఆధార్ కార్డు కలిగిన తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు. ఈ సదుపాయాన్ని హయత్ నగర్ పరిధిలోని ప్రయాణం చేసే ప్రయాణికులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# శ్రీ గాయత్రి కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు





చౌటుప్పల్. సి కే న్యూస్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక జయ శ్రీ గార్డెన్ లో వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. జూనియర్ విద్యార్థులు తమ సీనియర్ విద్యార్థులకు హృదయపూర్వక వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూరి రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి లు పాల్గొని తమ కళాశాల అధ్యాపక బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థులకు చక్కటి విద్యను అందించామని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన ఎంతమంది విద్యార్థులు నేడు ఉన్నత రంగాలలో స్థిరపడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. కళాశాలలో రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు డిజిటల్ విద్యను అందిస్తామని తెలిపారు. మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని సూచించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తమ ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ మయూరి రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయించాలి......



● విద్యా ప్రమాణాల పెంపుకు విద్యా కమిషన్ , విద్యా పరిరక్షణ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి......
● బడుగుల సైదులు
● టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షులు.

కోదాడ సి కే న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఫిబ్రవరిలో ప్రవేశపెట్టబోయే 2025- 26 వార్షిక బడ్జెట్లో విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షులు బడుగుల సైదులు ఆదివారము నాడు కోదాడ లో పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అభయహస్తం పేరుతో విద్యకు 15% నిధులు బడ్జెట్ కేటాయించి, బడులను పటిష్టం చేసి నాణ్యమైన విద్యను అందించాలి. రాహుల్ గాంధీ కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని రాష్ట్రంలో జోడోయాత్ర సందర్భంగా ప్రకటించారని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం విద్యకు కేటాయించిన సగటు బడ్జెట్ 6.6% మాత్రమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం గత బడ్జెట్ 2024 -25 లో కూడా విద్య కు కేటాయించింది 7.6% మాత్రమే. ఇది దేశంలో అన్ని రాష్ట్రాలలో విద్యకు కేటాయించిన బడ్జెట్ సగటు 14.7% లో సగం మాత్రమే . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకం, బడిలో పిల్లల నమోదును పెంచడం,మౌలిక సదుపాయాలు కల్పన, పౌష్టికాహారం అందించడం, ఉపాధ్యాయ సమస్యలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారి వేతనాల పెంపు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ప్రతి పాఠశాలకు ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, స్కావెంజర్లు ఏర్పాటు, క్రీడా ప్రాంగణం, క్రీడా సామాగ్రి, కంప్యూటరీ కరణ, లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాలలు, పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పించడానికి రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు నిధులు 15% మేరకు కేటాయించడం ప్రాధాన్యతను గుర్తించి, ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు . రాష్ట్రంలో ప్రైవేటు విద్యను, ఫీజుల దోపిడీని నియంత్రించడం కోసం... విద్యా కమిషన్ , విద్యా పరిరక్షణ కమిటీ సూచించిన మేరకు ఫీజుల రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యా హక్కు చట్టం మేరకు 25 శాతం సీట్లను ప్రైవేటు పాఠశాలలో పేదలకు కేటాయించాలి. విద్యా ప్రమాణాల పెంపుదల పర్యవేక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల ద్వారానే విద్యార్థులకు సంపూర్ణ వికాసం, మానవ వనరుల పెంపుదల లో విద్య కీలకమైనది, పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య నందించినప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో విద్యా పరిస్థితిని గుర్తించి, సమూలమైన మార్పులు చేసి అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా విద్యకు 15% నిధులు కేటాయించాలి.

# నియోజకవర్గంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచారం ఇవ్వరా

● రోడ్డు గుంతలతో వాహనదారులు ఇబ్బందులు
● నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా చూడాలి
● జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో తాటి పర్తి చంద్రశేఖర్




యర్రగొండపాలెం సి కే న్యూస్ఒంగోలులో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నియోజకవర్గంలోని పలు సమస్యలపై యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనపై జిల్లా అధికారులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఒంగోలులో జెడ్పి సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గారి అభ్యర్థనను సానుకూలంగా మంత్రి స్వామి స్పందించారు. యర్రగొండపాలెం జగనన్న కాలనిలో విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలు అవ్వడంతో సరైన వైద్యం అందక బాధపడుతున్న పెద్ద పోగు గురవయ్య కు ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి స్వామి చెప్పారు. త్రిపురాంతకం నుండి యర్రగొండపాలెం రోడ్డు గుంతలతో వాహణదారులు ఇబ్బందులు పడుతుండడంతో నూతన డబుల్ రోడ్డు నిర్మాణం గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పుల్లలచెరువు నుండి యర్రగొండపాలెం రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. యర్రగొండపాలెం నుండి పాలుట్ల రోడ్డు లేకపోవడమతో గిరిజనులు తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారని,ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు గిరిజనులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గిరిజనులకోసం రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు లేని పక్షంలో రోడ్డుకు మరమత్తులు చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో అంతర్గత రోడ్డులు నిర్మాణం చేయాలని అన్నారు.. నియోజకవర్గంలోని త్రాగునీటి సమస్యలు ఎక్కువ ఉన్నాయని నీటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలని ప్రతి మండలం నుండి కనీసం 10 కొత్త బోర్లు ఎర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. యర్రగొండపాలెం నుండి ఒంగోలు కి బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సౌకర్యార్థం కోసం ఒక బస్సు ను ఎర్పాటు చేయాలని అన్నారు. యర్రగొండపాలెం టౌన్ లో అంతర్గత మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,యర్రగొండపాలెం లో అంతర్గత డ్రైనేజ్ ను నిర్మించాలని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అటవీప్రాంతాల్లో ఉన్న గిరిజన నిర్వాసితులకు పక్కా గృహాలను మంజూరు చేయాలని అన్నారు.

# శివదీక్ష పూజలో పాల్గొన్న బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



చౌటుప్పల్. సి కే న్యూస్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్ లో ఉన్న నూతన శివాలయంలో ఆదివారం నిర్వహించిన శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని మహాశివ లింగానికి అభిషేకం చేసి మహా పడిపూజ జ్యోతిని వారి చేతుల మీద వెలిగించారు. అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. శివ పూజలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శివ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళోజి సినిమాను ఆస్వాదించిన ప్రేక్షకులు



పాలకుర్తి సి కే న్యూస్ తెలంగాణ పౌరుషం, అన్యాయాలను ఎదిరించిన సాహసి, ప్రజల గొడవను తన గొడవగా భావించిన "ప్రజాకవి కాళోజి" సినిమాను పాలకుర్తి ప్రేక్షకులు ఉద్వేగంతో చూసింన్రు. ప్రముఖ నవలా రచయిత ప్రభాకర్ జైని దర్శకత్వంలో జైని క్రియేషన్స్ నిర్మించిన "ప్రజాకవి కాళోజి" బయోపిక్ ను ఈ టివి సినిమా ఛానెల్ ఆదివారం నాడు ఒంటిగంటకు ప్రసారం చేసింది. ప్రజల పక్షం వహించి, నిత్యం ప్రభుత్వంతో పోరాడి దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం "పద్మ విభూషణ్" అందుకొన్న ఏకైక తెలంగాణ కవి కాళోజి. దివంగతులైన వారి పాత్రలకు అనువైన నటులను ఎన్నుకొనగా, జీవించి ఉన్న సహచరులు తమ తమ పాత్రలు పోషించినందున సినిమా చాలా సహజంగా కనిపించింది. ప్రధాన పాత్రధారి మూల విరాట్ కాళోజి గా జీవించింన్రు. కాళోజి నారాయణరావు అనుభవించిన జీవన, మానసిక, సైద్ధాంతిక సంఘర్షణ ఉన్నది ఉన్నట్టు తెర పైకి ఎక్కించటంలో ప్రభాకర్ జైని సఫలీకృతులయింన్రు. ఇప్పటికే ఏడు అంతర్జాతీయ పురస్కారాలు అందుకొన్న కాళోజి సినిమా తెలంగాణ ప్రజలకు ఎప్పుడూ స్ఫూర్తి దాయకమే.

# అక్రమ మద్యం పట్టివేత... వ్యక్తులపై కేసు నమోదు



చౌటుప్పల్. సి కే న్యూస్ చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ, అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తుడుపునూరి లింగయ్య వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం క్వార్టర్ సీసాలు కలిగియుండి వచ్చిపోయే వారికి అధిక మొత్తంలో వారు అమ్ముచు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్టుగా పోలీసు వారికి నమ్మదగిన సమాచారం రాగా ఆదివారం వారి స్థావరాలపై పోలీసులు తనిఖీ చేసి వారి వద్ద నుండి మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లుగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. మద్యం విక్రయదారులపై పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌కు 'రియల్' తలనొప్పి



ఒక రాజకీయ పార్టీ మీద ఇంకో పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు ఏ రకమైన ఆరోపణలు, విమర్శలు చేశారో.. అవే వాళ్ల మీదికి రివర్సులో వచ్చినపుడు చాలా ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతుంది. ఇప్పుడు జనసేన పార్టీ ఒక నాయకుడి వల్ల ఇలాంటి ఇబ్బందినే ఎదుర్కొంటోంది. తిరుపతిలో జనసేనకు చాలా బలమైన వాయిస్ అనదగ్గ కిరణ్ రాయల్ ఒక పెద్ద వివాదంలో చిక్కుకున్నాడు. అతడి మీద ఒక మహిళ తీవ్ర ఆరోపణలు చేస్తూ మీడియా ముందుకు వచ్చింది. తనను అనేక రకాలుగా ఉపయోగించుకుని కోటి రూపాయలకు పైగా డబ్బులు కూడా తీసుకున్న కిరణ్ రాయల్.. ఇప్పుడు వేరే మహిళతో సంబంధం పెట్టుకుని, తనను పట్టించుకోవడం మానేశాడని ఆమె ఆరోపించారు. అంతే కాక కిరణ్‌తో సన్నిహితంగా ఉన్న వీడియోలు.. అతను తనను బూతులు తిట్టి, బెదిరించిన ఆడియోలను సదరు మహిళ రిలీజ్ చేశారు.

నిన్నట్నుంచి ఈ వీడియోలు, ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైసీపీ వాళ్లకు జనసేనను టార్గెట్ చేయడానికి ఇవి మంచి ఆయుధాలుగా మారిపోయాయి. కిరణ్ రాయల్.. పలు సందర్భాల్లో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సహా పలువురి మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాడు. ఇటీవలే జగన్ 2.0 వెర్షన్ గురించి కామెంట్ చేస్తే.. వెంటనే '2.0' సినిమాను పోలిన పోస్టర్లు రెడీ చేయించి జగన్‌ను ఎటాక్ చేశాడు కిరణ్. రోజా మీద కూడా పలు సందర్భాల్లో ఘాటు వ్యాఖ్యలు చేశాడు కిరణ్. ఈ నేపథ్యంలో కిరణ్ వీడియోలు, ఆడియోలు బయటికి వచ్చేసరికి వైసీపీ వాళ్లు రెచ్చిపోతున్నారు. మహిళలకు అన్యాయం జరిగితే సహించబోనని ఓవైపు పవన్ కళ్యాణ్ అంటుంటే.. ఆ పార్టీ నేత ఘనకార్యాలు ఇవీ అంటూ వాళ్లు ఎద్దేవా చేస్తున్నారు. కిరణ్ మీద చర్యలు చేపట్టరా అంటూ పవన్‌ను ప్రశ్నిస్తున్నారు. వైసీపీ హయాంలో గోరంట్ల మాధవ్, అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్ లాంటి నేతల వీడియోలు, ఆడియోలు బయటికి వచ్చినపుడు ఆ పార్టీని జనసేన వాళ్లు గట్టిగా టార్గెట్ చేసిన నేపథ్యంలో.. ఇప్పుడు వైసీపీ వాళ్లు బదులు తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. తిరుపతిలో జనసేనకు కిరణ్ కీలకమైన నేత. తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక దశలో కిరణ్ పేరే తెరపైకి వచ్చింది. కానీ తర్వాత చిత్తూరు నుంచి వచ్చిన ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఇది వ్యక్తిగత గొడవలా కనిపిస్తున్నప్పటికీ.. కిరణ్ చర్యలతో పార్టీకి చెడ్డపేరు వచ్చేలా కనిపిస్తున్న నేపథ్యంలో పవన్ అతడిపై చర్యలు చేపట్టక తప్పని పరిస్థితి నెలకొంది.

## చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడి పై దాడి!... అసలేం జరిగింది?



చిలుకూరు బాలాజీ ఆలయం ప్రదానార్చకులు రంగరాజన్ పై దాడి జరిగిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. తన కుమారుడు పైన దుండగులు దాడి చేసినట్లు సౌందర్య రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా... గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ సమీపంలోని అర్చకుల ఇంట్లోకి చొరబడి రంగరాజన్ పై దాడి చేసినట్లు తెలిపారు.అవును... చిలుకూరు బాలాజీ ఆలయ సమీపంలో రంగరాజన్ నివాసానికి కొంతమంది వ్యక్తులు వచ్చినట్లు సౌందర్య రాజన్ వివరించారు. ఈ సందర్భంగా రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అయితే.. ఆ సమయంలో దురుసుగా వ్యవహరించారని.. వారి మాట కాదన్నందుకు ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు.ఈ సందర్భంగా.. ఈ దాడికి పాల్పడినవారితో పాటుగా పరోక్షంగా దీనికి కారణమైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. ఈ నేపథ్యంలో.. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారని తెలుస్తోంది. అసలు.. ఈ ఘటనకు కారణం ఏమిటనే విషయంపై పోలీసులు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రెండు రోజుల క్రితం ఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. అయితే.. ప్రస్తుతం రంగరాజన్ బాగానే ఉన్నారని.. ఆలయ విధులు నిర్వర్తిస్తున్నారని చెబుతున్నారు.మరోపక్క చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్ పై దాడి ఘటనను హిందూ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఎందరికో ధర్మ మార్గం చూపించి, హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేస్తోన్న రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నత్వానీ - బూస్ట్ - .. వాడుకోకపోతే ఎలా జగనూ..!

పరిమళ్ నత్వానీ.. దేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తల్లో ఒకరు. 2021లో ఆయనకు వైసీపీ రాజ్యసభ సభ్య త్వాన్ని ఇచ్చింది. మరో ప్రముఖ పారిశ్రామిక వేత్త.. ముఖేష్ అంబానీ ప్రియ మిత్రుడు కావడం.. బీజేపీ దన్ను ఉండడంతో వైసీపీ ఏపీ కోటాలో ఆయనను రాజ్యసభకు పంపించింది. అయితే.. ఇన్నాళ్లలో లేని విధంగా పరిమళ్ నత్వానీ తాజాగా వైసీపీకి బూస్ట్ ఇచ్చారు. వైసీపీ తరఫున ఆయన రాజ్యసభలో మాట్లాడారు. 2022-24 మధ్య వైసీపీ సర్కారు పనితీరుపై ఆయన రాజ్యసభలో కొన్ని ప్రశ్నలు సంధించారు.దవైసీపీ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయా? రాలేదా? అని తొలి ప్రశ్న సంధించారు. దీనికి కేంద్రం తాజాగా సమాధానం చెప్పింది. అది కూడా లిఖిత పూర్వకంగానే కావడంతో ఇది రికార్డయింది. ఏపీకి 2022-24 మధ్య కాలంలో అనేక పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయని కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. అయితే..నత్వానీ అక్కడితో కూడా ఊరుకోకుండా.. ఎన్ని వచ్చాయంటూ.. అనుబంధ ప్రశ్న సంధించారు. దీనికి కూడా కేంద్రం సమాధానం ఇస్తూ.. 9486 సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చాయని తెలిపింది.

ఈ జాబితాను కూడా లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది. ఆ వెంటనే.. ఆయా సంస్థల ద్వారా ప్రజలకు జరిగే మేలు వివరించాలని నత్వానీ కోరారు. ఇలా.. మొత్తంగా మూడు ప్రశ్నలు సంధించినా.. బలమైన ప్రశ్నలు అడగడం.. దీనికి తడుము కోకుండా.. ప్రభుత్వం స్వయంగా జవాబు చెప్పడం గమనార్హం. ఈ పరిణామాలతో ఇప్పటి వరకు వైసీపీ అసలు పెట్టుబడులు సాధించలేదన్న వాదన వీగిపోయింది.

# కమలంతో గులాబీ పార్టీ కరచాలనం తప్పదా ?

రాజకీయం అంటే నిన్నటి ప్రత్యర్ధి నేడు మిత్రుడు. నేటి మిత్రుడు రేపటి శత్రువు. ఇదిలా ఉంటే దేసంలో బీజేపీ దండయాత్ర యమ జోరుగా సాగుతోంది. బీజేపీ గెలిచిన చోట్ల కాదు తనకు దక్కని రాష్ట్రాలను సైతం తమ వశం చేసుకోవడానికి వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా బీజేపీ తెలంగాణాను టార్గెట్ గా చేసుకుంది.

తెలుగు రాష్ట్రాలలో కమల వికాసానికి గేట్ వే గా తెలంగాణాను కాషాయం పార్టీ పెద్దలు చూస్తున్నారు. తెలంగాణాలోని రాజకీయ సామాజిక పరిస్థితుల నేపథ్యంలో మొదటి నుంచి బీజేపీకి కొంత మద్దతు లభిస్తోంది. ఇక చిన్న రాష్ట్రాలు అన్న నినాదం అందుకున్నది కూడా బీజేపీ దేశంలో బలపడేందుకే. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో తంతు పాత్రను ఆనాటి విపక్షంగా బీజేపీ పోషించింది.

తెలంగాణా కోసం పోరాడిన పార్టీగా రెండుసార్లు బీఆర్ఎస్ కి ప్రజలు అధికారం అప్పగించారు. ఇక తెలంగాణాను ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కి కూడా ఇపుడు అవకాశం కల్పించారు మరి తెలంగాణా రాష్ట్రం కల సాకారం కావడానికి మద్దతు ఇచ్చిన కీలక పార్టీగా బీజేపీకి కూడా తప్పకుండా జనాలు చాన్స్ ఇవ్వాలన్నది కమలం పార్టీ అలోచన.అయితే తెలంగాణాలో చూస్తే ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ బలంగా క్షేత్ర స్థాయిలో ఉంది. కాంగ్రెస్ అయితే ఉమ్మడి ఏపీ నుంచి పాలించిన పార్టీగా పటిష్టంగా ఉంది. ఈ రెండు పార్టీలతో రేసులో పోటీ పడినపుడు బీజేపీ కొంత వెనకబడుతోంది. అయితే బీజేపీ ఒక పద్ధతి ప్రకారం తెలంగాణాలో బీఆర్ఎస్ ని ఖాళీ చేయించాలని చూస్తోంది.ఆ విధంగా కాంగ్రెస్ ని తెలంగాణా రాజకీయ చిత్రపటం నుంచి లేకుండా చేయాలని చూస్తోంది. అదే సమయంలో అవసరమైన రాజకీయ వ్యూహాలను కూడా రచిస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ దేశంలో ఇరవైకి పైగా రాష్ట్రాలను జయించి తెలంగాణాను ఫోకస్ చేస్తోంది. దాంతో తెలంగాణాలో రాజకీయ సమీకరణలు మారే చాన్స్ ఉంది అని అంటున్నారు.

తెలంగాణాలో బీజేపీ తొలి టార్గెట్ కాంగ్రెస్ ని లేకుండా చేయడం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కి ఏ మాత్రం బలం లేకుండా చేయాలంటే అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి శూన్యం చేయలన్నదే బేజేపీ ఎత్తుగడ. అందుకోసం బీఆరె ఎస్ విషయంలో కాస్తా మెతక వైఖరి ప్రదర్శిస్తోంది అని అంటున్నారు. ఇటీవల కేసీఆర్ సొదరి మృతి చెందిన నేపథ్యంలో మోడీ నేరుగా కేసీఆర్ కి లేఖ రాయడం చూస్తే కమలం నుంచి ఏదో ఒక సందేశం వచ్చింది అని అంటున్నారు.అంతే కాదు బీజేపీకి చెందిన పలువురు కేంద్ర మంత్రులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్ ఇటీవల ఢిల్లీ వెళ్ళి కలసిరావడం చర్చగా మారింది. ఈ మధ్యలో ఏదో జరుగుతోంది అన్నది ప్రచారంలో ఉంది. ఇక బీఆర్ఎస్ లో చూసుకుంటే మరోసారి కనుక అధికారంలోకి రాకపోతే బీఆర్ఎస్ కి రాజకీయంగా తీవ్ర సవాళ్ళు ఎదురవుతాయని అంటున్నారు.

అంతే కాదు ఒకే సమయంలో జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో అలాగే తెలంగాణాలో కాంగ్రెస్ తో పోరాటం చేయడం కష్టతరంగా మారుతోంది అంటున్నారు. కాంగ్రెస్ ని గట్టిగా ఢీ కొట్టాలీ అంటే బీజేపీ సాయం తీసుకోవాల్సిందే అన్న చర్చ ఉంది. అలా కాకుండా బీజేపీతో దూరం పాటిస్తే కచ్చితంగా ఆ పార్టీ కూడా తన ఆపరేషన్ స్టార్ట్ చేస్తుంది అన్న కలవరం కూడా ఎక్కడో ఉంది అని అంటున్నారు.మొత్తానికి చూస్తే తెలంగాణా ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ సమయం ఉంది. దాంతో ఇప్పటి నుంచే ఒక విధంగా సాఫ్ట్ కార్నర్ తో ముందుకు వెళ్తే ఎన్నికల నాటికి ఈ రెండు పార్టీల మధ్య పొత్తులు కుదురుతాయన్న టాక్ ఉంది. అంతే కాదు జాతీయ రాజకీయాల్లో పాల్గొనాలన్న కేసీఆర్ కోరిక కూడా ఈ విధంగా తీర్చుకుంటారని ఆయన ఢిల్లీకి వెళ్తారని అంటున్నారు. మొత్తానికి చూస్తే తెలంగాణాలో కమలంతో కరచాలనానికి గులాబీ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది అన్న చర్చ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరువాత మరింతగా పెరిగిపోతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# సీరియస్ మేటర్.. వైసీపీ ఆఫీసుకు పోలీసుల నోటీసులు!



**హైదరాబాద్** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఇంటి దగ్గరలో ఇటీవల అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో... ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది. దీంతో... జగన్ భద్రతపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వైసీపీ ఎక్స్ వేదికగా తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేసింది.మరోపక్క... "ఉదయం లిక్కర్ స్కాంలో సిట్ పడింది.. రాత్రికి తాడేపల్లి ప్యాలెస్ బయట తగలబడింది.. ప్యాలెస్ బయట తగలబడిన కాగితాలు, డైరీలు ఏమిటి? సిట్ తన ఇంటి దాకా వస్తుందని, ముందే లిక్కర్ స్కాంకి సంబంధించి తాను రాసుకున్న లెక్కలు, డాక్యుమెంట్లు తగల బెట్టారా?" అని టీడీపీ ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో.. ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. వైసీపీ కార్యాలయానికి పోలీసులు నోటీసులు పంపించారు. ఈ సందర్భంగా.. సీసీ ఫుటేజ్ ఇవ్వాలని ఆదేశించారు. జగన్ ఇంటివద్ద మంటల ఘటనపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు మొదలుపెట్టగా.. ఈ విషయంలో సీసీటీవీ ఫుటేజ్ కీలకమని భావిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా.. వైసీపీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్ లో మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయం ఓ మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఇది ఎవరైనా కావాలని చేసిన చర్యా.. లేక, ఆకతాయిల పనా.. అదీగాకపోతే టీడీపీ ఆరోపిస్తున్న విషయమా.. వైసీపీ ఆందోళన చెందుతున్న కారణమా.. అనేది తెలియాల్సి ఉంది.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణం... కొద్ది రోజులు ఆగాల్సిందే !



**హైదరాబాద్** : ఢిల్లీలో బీజేపీ విజయం చారిత్రాత్మకం అన్నది పక్కన పెడితే దాదాపుగా మూడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు దక్కిన ఫలితం అని చెప్పాలి. ఇది మిగిలిన రాజకీయ పార్టీలకు స్ఫూర్తిని ఇచ్చే విజయంగా చూడాలి. ఎందుకంటే ఒకసారి ఓడితేనే పార్టీలను క్లోజ్ చేసుకుని వెళ్ళిపోయే రాజకీయం సాగుతున్న రోజులు ఇవి. కానీ బీజేపీ అలా కాదు తన గెలుపు కోసం వరసబెట్టి ఏడు ఎన్నికల్లో పోరాడింది. అలా ఏడవసారి విజయం అన్న పిలుపు విన్నది.మరి బీజేపీ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయంటే దాని వెనక అర్ధం ఎంతో ఉంది కదా. ఇదిలా ఉంటే ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ఎవరూ అన్న ప్రశ్న వెంటనే వస్తోంది. ఆప్ సీఎం గా ఉన్న అతిషీ ఆదివారం తన రాజీనామాను లెఫ్టినెంట్ గవర్నర్ కి అందించారు. కొత్త ప్రభుత్వానికి దారి చూపించారు. అయితే బీజేపీ మాత్రం వెంటనే ప్రమాణం చేయడానికి సిద్ధంగా లేదు.బీజేపీకి చెందిన 48 మంది ఎమ్మెల్యేలూ కలసి ఒక సమావేశం నిర్వహించడం విజయోత్సాహాన్ని పంచుకోవడం మాత్రమే ప్రస్తుతం జరుగుతుంది. కొత్త సీఎం ఎంపిక ప్రమాణం అన్నవి కొద్ది రోజుల తరువాతనే అని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం నుంచి వారం రోజుల పాటు విదేశీ పర్యటన చేయనున్నారు. అందులో భాగంగా ఆయన ఈ నెల 13న అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ కానున్నారు.అలా మోడీ విదేశీ పర్యటన హడావుడి ఉంది. అందుకే బీజేపీ కొత్త సీఎం అభ్యర్థి పేరుని నిర్ణయించలేదని అంటున్నారు. ఇదిలా ఉంటే బీజేపీ ఫస్ట్ ఛాయిస్ గా పర్వేష్ వర్మ లైన్ లో అగ్రభాగాన ఉన్నారు. ఆయనకు 2024 లోక్ సభ ఎన్నికల్లో టికెట్ ని నిరాకరించి మరీ వ్యూహాత్మకంగా బరిలోకి దింపినపుడే ఈ హామీ దక్కిందని చెబుతున్నారు. పైగా ఆయన అరవింద్ కేజ్రీవాల్ ని ఓడించి జెయింట్ కిల్లర్ అయ్యారు. మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ తనయుడు. బలమైన సామాజిక వర్గం. ఇలా చాలా ఈక్వేషన్స్ ఉన్నాయి. కేంద్ర పెద్దల మద్దతు కూడా ఉంది.మరి ఆయన పేరు ప్రకటించకుండా ఎందుకు ఆలస్యం అంటే ఒకరిద్దరు కాదు ఏకంగా ఏడుగురు ఢిల్లీ సీఎం రేసులో ఉన్నారుట. పర్వేష్ వర్మ తరువాత వినిపించే పేరు మనీష్ తివారీ. ఈయన ఢిల్లీ బీజేపీకి 2016 నుంచి 2020 దాకా బాధ్యతలు నిర్వహించారు. ఈయన వరసగా మూడు సార్లు ఎంపీగా ఈశాన్య ఢిల్లీ నుంచి గెలిచారు. పూర్వాంచల్ ప్రజలలో ఈయనకు మంచి ఆదరణ ఉంది. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే ఈయనకు చాన్స్ అని అంటున్నారు.

అదే విధంగా మంజీందర్ సింగ్ సిర్సా పేరు వినిపిస్తోంది. ఈయన అకాలీదళ్ నుంచి బీజేపీలోకి వచ్చిన వారు. ఈయన కూడా అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నారు. ఢిల్లీలో సిక్కు సమాజాన్ని ప్రభావితం చేసే లీడర్ గా గుర్తింపు ఉంది. ఆయనకు సీఎం చాన్స్ ఇస్తే పంజాబ్ లో బీజేపీకి బలంగా మారుతారు అన్న చర్చ ఉంది.


ఇక కేంద్ర మంత్రిగా పనిచేసి గత ఎన్నికలో అమేధీ నుంచి ఓటమి పాలు అయిన స్మృతి ఇరానీ పేరు కూడా పరిశీలనలో ఉంది అంటున్నారు. ఆమె బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలిగా గతంలో పనిచేశారు. బీజేపీలో చూస్తే ఎక్కడా మహిళా సీఎం అన్నవారు లేరు. దాంతో స్మృతికి ఈ కోటాలో చాన్స్ దక్కుతుందా అన్న చర్చ నడుసోంది.అలాగే మరో పేరు విజయేందర్ గుప్తా. ఆయన ఢిల్లీలోని రోహిణి అసెంబ్లీ సీటు నుంచి వరసగా మూడు సార్లు గెలిచి ఉన్నారు. అంతే కాదు రెండు సార్లు బీజేపీ తరఫున ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2015లో బీజేపీకి ముగ్గురు ఎమ్మెల్యేలే ఉంటే అందులో కూడా గెలిచిన వారు విజయేందర్ గుప్తా . ఆయన సీఎం పోస్టుకు రేసులో ఉన్నారని అంటున్నారు. అలాగే మోహన్ సింగ్ బిష్త్ నాలుగు సార్లు అసెంబ్లీకి గెలిచి ఉన్నారు. అందువల్ల ఆయన సీనియరిటీతో సీఎం పోస్టు అడుగుతున్నారు. వీరేంద్ర సచిదేవా అన్న మరో సీనియర్ నేత కూడా సీఎం పదవిని ఆశిస్తున్నారు.ఇలా చూస్తే లిస్ట్ చాలా పెద్దది ఉంది. అందుకే అందరికీ ఆమోదయోగ్యమైన వారు పేరుని ఎంపిక చేయడానికి కూడా కొంత సమయం తీసుకుంటున్నారు. ఇక ఢిల్లీ బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి బీజేపీ సహా ఎన్డీయే ముఖ్యమంత్రులు అంతా హాజరవుతారని చెబుతున్నారు. బ్రహ్మాండంగా ఈ ప్రమాణం జరపాలని నిర్ణయించినందువల్లనే కొద్ది రోజులు ఆగాల్సి ఉందని చెబుతున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఒరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సిక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చిందితైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రం చైనీస్ ఏఐపై నిషేధం ఉంది. తైవాన్, చైనా మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. తైవాన్ తమ భూభాగమని చైనా వాదిస్తోంది. డీప్ సీక్ ఏఐ వల్ల తమ రహస్య సమాచారానికి ప్రమాదం కలుగుతుందని తైవాన్ భావిస్తోంది.చైనా డీప్ సీక్ ఏఐపై ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా నిషేధం విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాని వల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందని భయపడుతోంది. అయితే వ్యక్తిగతంగా పౌరులకు మాత్రం నిషేధం లేదు. అయితే చైనా చాట్ బాట్ తో జాగ్రత్తగా ఉండాలని వారిని హెచ్చరించింది.

## నిద్ర పట్టడం లేదా, నీరసంగా ఉంటోందా.. కిడ్నీ సమస్యలు కావొచ్చు. ఈ లక్షణాలు కిడ్నీ వ్యాధులకు సూచికలు!



కొందరిలో సరిగా నిద్ర పట్టదు.. నీరసంగా ఉండటం.. చర్మం ఎండిపోయి, దురదగా ఉండటం వంటివి బాధిస్తుంటాయి. ఇవి కిడ్నీ సంబంధిత వ్యాధులకు సూచికలు కావొచ్చు. ఇవేకాదు మనం సాధారణమైనవిగా భావించే చాలా లక్షణాలు మనలో కిడ్నీల పనితీరు దెబ్బతిన్న తొలిదశలో ఏర్పడుతాయి. వీటిని ముందుగానే గుర్తిస్తే.. కిడ్నీ వ్యాధులను తొలిదశలోనే నియంత్రించవచ్చు. అయితే ఈ లక్షణాలకు ఇతర కారణాలూ ఉండేందుకు అవకాశముంది. అందువల్ల కేవలం ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన కిడ్నీ సమస్యలు ఉన్నట్లుగా భావించవద్దు. అయితే ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. తగిన వైద్య పరీక్షలు చేయించుకుని సమస్య ఏమిటో నిర్ధారించుకోవడం అవసరం. మరి కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో కనిపించే సమస్యలు, కారణాలేమిటో తెలుసుకుందాం..

### సరిగా నిద్ర పట్టకపోవడం

మన శరీరంలో కిడ్నీలు సరిగా పనిచేయకపోతే సరిగా నిద్రపట్టని పరిస్థితి ఉంటుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే రక్తంలో చేరే వ్యర్థాలు, విషపూరిత రసాయనాలు శరీరం నుంచి బయటికి విసర్జించబడవు. దీనివల్ల రక్తంలో విషపూరిత పదార్థాల శాతం పెరిగిపోయి.. శరీరంలోని అవయవాల పనితీరుపై ప్రభావం పడుతుంది. ఇది నిద్ర పట్టని పరిస్థితికి దారితీస్తుంది. ముఖ్యంగా తీవ్రమైన కిడ్నీ సమస్యలతో బాధపడేవారికి సాధారణంగా స్లీప్ అప్నియా (గాఢ నిద్రలో ఉన్నప్పుడు అకస్మాత్తుగా శ్వాస ఆడని పరిస్థితి) సమస్య వస్తుంటుంది. విపరీతంగా గురక సమస్య ఉన్న వారికి కూడా కిడ్నీ సమస్యలు ఉండే అవకాశం ఎక్కువ. అలాంటివారు వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

### తలనొప్పి, నీరసం, బలహీనత..

ఆరోగ్యవంతమైన కిడ్నీలు మన శరీరం విటమిన్ డిని సంగ్రహించుకునేలా మార్చుతాయి. దాని వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. దీంతోపాటు ఎరిత్రోపొయెటిన్ అనే హార్మోన్ ను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్ శరీరంలో ఎముకలు బలంగా ఉండటానికి, ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కావడానికి తోడ్పడుతుంది. కిడ్నీ సమస్యలు ఉన్న వారిలో హార్మోన్ సరిగా ఉత్పత్తి కాదు. దానివల్ల శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి తగ్గిపోయి.. కండరాలు, మెదడు బలహీనం అవుతాయి. తీవ్రమైన కిడ్నీల వ్యాధి తో బాధపడేవారికి రక్త హీనత (ఎనీమియా) సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా కిడ్నీల పనితీరు 50 శాతంకన్నా తగ్గినప్పుడు ఈ సమస్య మొదలవుతుంది. తగినంత విశ్రాంతి, నిద్ర ఉన్నా కూడా తరచూ అలసి పోయినట్లు ఉండటం, నీరసంగా ఉండటం వంటివి జరిగితే కిడ్నీలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

చర్మం ఎండిపోయి, దురదగా ఉండటం

కిడ్నీలు శరీరంలో మలినాలను, వ్యర్థ రసాయనాలను తొలగిస్తాయని తెలిసిందే. అదే సమయంలో శరీరానికి అత్యవసరమైన లవణాలు తగిన స్థాయిలో ఉండేలా చూస్తాయి. అలాగాకుండా కిడ్నీలు సరిగా పనిచేయకపోతే.. మలినాలు, వ్యర్థాలు శరీరంలో పేరుకుపోవడం, తగినంతగా లవణాల స్థాయి కొనసాగకపోవడంతో.. చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఆ వ్యర్థాలను విసర్జించేందుకు చర్మం ప్రయత్నిస్తుంది. ఈ సమయంలో మలినాలు, వ్యర్థాల ప్రభావానికిలోనై చర్మం ఎండిపోవడం, దురదగా ఉండడం వంటి లక్షణాలు వస్తాయి. ఎప్పుడూ చర్మం ఎండిపోయినట్లుగా ఉంటుండటం, దురదగా ఉంటుండటం వంటివి కనిపిస్తే.. కిడ్నీ సమస్యలేమైనా ఉన్నాయేమో తెలుసుకోవడానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

సాధారణంగా చర్మం ఎండిపోయి, దురదగా ఉన్న సమయంలో నీళ్లు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఏవైనా మందులు వాడే ముందు వైద్యుల సలహా తీసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే పలు రకాల మందులు కిడ్నీల పనితీరును దెబ్బతీసే లక్షణాలను కలిగి ఉంటాయి.

శ్వాసలో దుర్వాసన.. నోటిలో లోహాన్ని రుచి చూసిన భావన

కిడ్నీలు సరిగా పనిచేయకపోతే.. రక్తంలో మలినాలు, వ్యర్థాలు పేరుకుపోతాయని చెప్పుకొన్నాం. మరి ఇలా రక్తంలో వ్యర్థాలు, విషపూర్తిమైన పదార్థాలు పేరుకుపోతే.. నాలుకపై ఉండే రుచి గుళికల (టేస్ట్ బడ్స్) పనితీరుపై ప్రభావం పడుతుంది. దానివల్ల మనం తినే ఆహారం రుచిని సరిగా గుర్తించలేకపోతాం. ఏదో ఇనుప వస్తువును నోటిలో పెట్టుకున్నట్టుగా నోరంతా లోహపు తరహా రుచి కలిగిన భావన ఉంటుంది.

ఇక కిడ్నీల్లో తగిన విధంగా శుద్ధికాని రక్తం ఊపిరితిత్తులకు చేరుతుంది. ఊపిరితిత్తుల్లో రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి, గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి చేరే ప్రక్రియ సమయంలోనే.. రక్తంలో ఉన్న మలినాలు, విషపూరిత పదార్థాలు వాయురూపంలోకి మారి గాలిలో కలుస్తాయి. ఇలా మలినాలు, విషపూరిత రసాయనాలు కలసిన గాలి ఊపిరితిత్తుల్లోంచి బయటికి వచ్చినప్పుడు మన శ్వాసలో దుర్వాసన వస్తుంది. నోటి రుచి దెబ్బతినడం, శ్వాసలో దుర్వాసన కారణంగా సరిగా ఆకలి తగ్గిపోవడం, సరిగా ఆహారం తీసుకోకపోవడం జరిగి.. బరువు తగ్గిపోతారు.

నోటిలో దుర్వాసన, లోహపు రుచి వంటివి తలెత్తినప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది.

అయితే నోరు సరిగా శుభ్రం చేసుకోకపోవడం, అలర్జీలు వంటి ఇతర ఆరోగ్య కారణాల వల్ల కూడా శ్వాసలో దుర్వాసన, నోటిలో లోహపు తరహా రుచి సమస్యలు వస్తాయి. ఇలాంటి సమస్యలే అయితే.. సాధారణ చికిత్స తోనే తగ్గిపోతాయి.

చికిత్స తీసుకున్నా రుచి, శ్వాస సమస్య తగ్గకపోతే కచ్చితంగా కిడ్నీలకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం మంచిది.

### నడుము నొప్పి

కిడ్నీల పనితీరు దెబ్బతినడం, వాపు కారణంగా నడుము నొప్పి సమస్య తలెత్తుతుంది. వీపుపై సరిగ్గా పక్కటెముకల కింద నొప్పి ఉంటుంది. కొన్నిసార్లు ఈ నొప్పి వెనుక నుంచి ముందు వైపుపొట్ట వరకు కూడా ఉంటుంది. ముఖ్యంగా కిడ్నీల్లో కణితులు ఏర్పడడం (పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్) వల్ల ఈ రకం నడుము నొప్పి ఎక్కువగా ఉంటుంది.

కిడ్నీల సమస్యల కారణంగా నడుము నొప్పి వచ్చినప్పుడు దానితోపాటు తీవ్ర అస్వస్థత, వాంతులు, శరీర ఉష్ణోగ్రత పెరగడం, విపరీతంగా మూత్రం రావడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. నొప్పికి మందులు వాడినా తగ్గకపోవడం, ఒకే చోట ఎక్కువగా నొప్పి ఉండడం వంటివి కనిపిస్తే.. వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

అయితే సాధారణంగా మారుతున్న మన జీవన శైలి కారణంగా, ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం ద్వారా కూడా నడుమునొప్పి వస్తుంటుంది. అందువల్ల నడుము నొప్పికి తగిన కారణమేమిటో గుర్తించాల్సి ఉంటుంది.

### కళ్లు ఉబ్బడం

కిడ్నీలు సరిగా పనిచేయడం లేదనేదానికి ముందస్తు సూచిక కళ్లు ఉబ్బడం. దీనినే కళ్ల కింద, చుట్టూ బ్యాగులా తయారుకావడం అని చెప్పొచ్చు. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే శరీరంలోంచి మనకు అవసరమైన ప్రొటీన్లు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతాయి. దీనివల్ల శరీరంలో ప్రొటీన్ల లోపం తలెత్తుతుంది. దానివల్ల కళ్ల చుట్టూ ఊబ్బు ఏర్పడుతుంది.

మీ శరీరానికి అవసరమైన ప్రొటీన్లు తగినంతగా అందుతున్నా.. తగినంత విశ్రాంతి, నిద్ర ఉన్నా కూడా కళ్లు ఉబ్బడం వంటి సమస్య తలెత్తుతుంటే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### అధిక రక్తపోటు

మన శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థకు కిడ్నీలకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. కిడ్నీలలో ఉండే నెఫ్రాన్లు రక్తంలోని మలినాలను, వ్యర్థ పదార్థాలను, అధికంగా ఉన్న ద్రవాలను వడగడతాయి. ఇందుకోసం అతి సన్నని రక్త నాళాలు నెఫ్రాన్ల ద్వారా అనుసంధానమై ఉంటాయి. అయితే అధిక రక్తపోటు కారణంగా శరీరంలో అతి సన్నని రక్తనాళాలు దెబ్బతింటుంటాయి. ఇలా అధిక రక్తపోటు కారణంగా కిడ్నీల్లోని నెఫ్రాన్లకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలు దెబ్బతిన్నప్పుడు... నెఫ్రాన్లకు ఆక్సిజన్, పోషకాలు అందక దెబ్బతింటాయి. ఈ కారణం వల్లే అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారిలో కిడ్నీలు ఫెయిలయ్యే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది.

అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారు కిడ్నీలు దెబ్బతినకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. దాంతోపాటు శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడే ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా లభించే ఆహారం తీసుకోవాలి.

### మూత్రంలో మంట.. మూత్రం రంగు మారడం..

కిడ్నీ సమస్యలు ఉన్న వారిలో మూత్రం పోసినప్పుడు మంటగా ఉండడం, మూత్రం రంగు మారడం వంటి లక్షణాలు ఉంటాయి. దాంతోపాటు దుర్వాసన వస్తుంది. తరచూ మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రిపూట ఎక్కువగా మూత్రానికి లేవాల్సి వస్తుంది.

మూత్రంలో రక్తం కనిపించడం కూడా కిడ్నీలు దెబ్బతిన్నదానికి సూచన. ఆరోగ్యవంతమైన కిడ్నీలు రక్తంలోని మలినాలను, వ్యర్థ రసాయనాలను జల్లెడపట్టి తొలగిస్తాయి. కానీ కిడ్నీలు దెబ్బతింటే.. మలినాలు, వ్యర్థాలను జల్లెడ పట్టడంతోపాటు రక్తం కూడా మూత్రంలోకి లీకవుతుంది.

మూత్రం నురగగా వస్తుండడం, బుడగల్లాంటివి ఏర్పడడం అంటే కిడ్నీలు దెబ్బతిని మూత్రంలో ప్రొటీన్లు వెళ్లిపోతున్నాయని అర్థం. అందువల్ల వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం.

## సరిగా ఊపిరాడకపోవడం (షార్ట్ నెస్ ఆఫ్ బ్రీత్)

కిడ్నీలు సరిగా పనిచేయని సమయంలో రక్తంలో, శరీరంలో ద్రవాల శాతం పెరుగుతుంది. అలాంటి సమయంలో ద్రవాలు ఊపిరితిత్తుల్లోకి చేరుతాయి. దీనినే ఛాతీలో నీరు చేరడంగా కూడా చెబుతారు. ఇలా నీరు చేరడం వల్ల ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతుంది. దాంతో ఛాతీలో గట్టిగా పట్టేసినట్టుగా ఉండడం, ఎక్కువ సార్లు.. వేగంగా శ్వాస తీసుకోవాల్సిన అవసరం రావడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

కిడ్నీలు సరిగా పనిచేయకపోతే రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య కూడా తగ్గుతుంది. దీనివల్ల రక్తానికి ఆక్సిజన్ సరఫరా చేసే సామర్థ్యం తగ్గిపోయి.. మరింత ఆక్సిజన్ కోసం శ్వాస వేగంగా తీసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అందువల్ల ఇలాంటి సమస్య తలెత్తితే కిడ్నీ సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకోవడం బెటర్. అయితే బ్రీత్ షార్ట్ నెస్ సమస్యకు ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్, గుండె పనితీరు దెబ్బతిని ఉండడం వంటి సమస్యలూ కారణమవుతాయి. కాబట్టి సరైన కారణం ఏమిటనేది గుర్తించే పరీక్షలు చేయించుకోవాలి.

### చీలమండ (కీళ్లు), పాదాలు, చేతుల వాపు

కిడ్నీలు సరిగా పనిచేయక శరీరంలో మలినాలు, అదనపు రసాయనాలు పేరుకుపోయినప్పుడు శరీరంలోని పలుచోట్ల వాపు లక్షణాలు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా శరీరంలో అదనంగా పేరుకునే సోడియం కారణంగా మన శరీరంలో చీలమండలు (పాదాల వద్ద కీళ్లు), పాదాలు, చేతులు ఉబ్బి వాచిపోతాయి. మందులు వాడినా కూడా తరచూ వాపు వస్తుంటుంది. అయితే కాలేయ వ్యాధులు, కాలి రక్తనాళాల్లో సమస్యలు, గుండె జబ్బుల కారణంగా కూడా శరీరంలో కింది భాగాలు వాపునకు గురయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

## కృతి సనన్ వార్డ్‌రోబ్ అప్రయత్నంగా ఫ్యాషన్ ఎంపికలతో నిండి ఉంది



# ప్రభాస్ స్పిరిట్ .. ఫ్యాన్స్‌కి కిక్కిచ్చే వార్త



ప్రభాస్ నటించిన 'రాజా సాబ్' ఈ ఏడాది ఏప్రిల్ లో విడుదలకు సిద్ధమవుతోంది. మరోవైపు హను రాఘవపూడితో ఫౌజి చిత్రీకరణ శరవేగంగా పూర్తి చేస్తున్నారని కథనాలొస్తున్నాయి. ఇంతలోనే సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' సినిమాని ప్రారంభించేందుకు ప్రభాస్ సర్వసన్నాహకాల్లో ఉన్నాడని టాక్ వినిపిస్తోంది. 'స్పిరిట్' ఇంటెన్స్ కాప్ యాక్షన్ డ్రామా. ప్రభాస్ తన కెరీర్ లో తొలిసారిగా పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే ఈ సినిమా కథాంశం డ్రగ్స్ నేపథ్యంలో రక్తి కట్టిస్తుందని సమాచారం. నేపథ్యానికి తగ్గట్టే ఈ సినిమాని ఇండోనేషియా, థాయ్ లాండ్ లాంటి చోట్ల తెరకెక్కిస్తారని కథనాలొచ్చాయి. ఇంతకుముందు ఇండోనేషియా జకార్తాలో షెడ్యూల్ ప్రారంభించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి. తాజా సమాచారం మేరకు ఈ సినిమాని థాయ్ లాండ్ లోని అరుదైన లొకేషన్లలో చిత్రీకరిస్తారని తెలుస్తోంది. తాజా కథనాల ప్రకారం.. సందీప్ వంగా ఈ చిత్రానికి స్క్రిప్ట్ రాయడం దాదాపు పూర్తి చేశారు. ప్రభాస్ లభ్యతను బట్టి త్వరలో షూటింగ్ షెడ్యూల్ ను ప్లాన్ చేయనున్నారని సమాచారం.

అన్నీ సరిగ్గా జరిగితే మే నెలలో స్పిరిట్ సెట్స్ పైకి వెళ్ళవచ్చు. ఆ సమయానికి ప్రభాస్ 'ది రాజా సాబ్' పెండింగ్ పనులు పూర్తి చేసి, ఫౌజీ షూటింగ్ లో 50 శాతానికి పైగా పూర్తి చేసే వీలుందని కథనాలొస్తున్నాయి.స్పిరిట్ - హై ఇంటెన్సిటీ హీరో-విలన్ డ్రామా అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందులో కథానాయకుడు- విలన్ మధ్య తీవ్రమైన ఫేసాఫ్ ఎపిసోడ్స్ ఉంటాయి. బాహాబాహీ యుద్ధం ఉంటుంది. సినిమాలో ఎక్కువ భాగం హైదరాబాద్‌లో చిత్రీకరించనున్నారు. సగ భాగం థాయిలాండ్‌లో కూడా ప్లాన్ చేస్తారని టాక్ వినిపిస్తోంది.స్పిరిట్ కోసం ప్రభాస్ మేకోవర్ చేయాల్సి ఉంటుందని సమాచారం. ప్రభాస్ ఒక ఇంటెన్సివ్ పాత్రను పోషించి చాలా కాలం అయింది, . స్పిరిట్ లో అతడు కాప్ పాత్రలో పూర్తి ఇంటెన్స్ గా కనిపిస్తాడు. యాక్షన్ కథాంశానికి తగ్గట్టు అతడికి మేకోవర్ చేస్తారు. ఇది అభిమానులకు సర్ ప్రైజింగ్ గా ఉంటుందని సమాచారం. సందీప్ రెడ్డి వంగా కీలక నటీనటులను కూడా ఖరారు చేశారని, త్వరలో వారి వివరాలను ప్రకటిస్తారని కథనాలొస్తున్నాయి. అలాగే స్పిరిట్‌లో విలన్‌గా ఎవరు నటిస్తారో తెలుసుకోవాలని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. సందీప్ ట్రాక్ రికార్డ్‌ను బట్టి, అతడు బహుభాషల నుంచి పెద్ద స్టార్లను ఎంపిక చేస్తాడు. విలన్ పాత్రకు బాలీవుడ్ నుంచి ఎవరైనా ప్రముఖ నటుడిని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. అలాగే కొరియన్ నటుడు డాన్ లీ ఇందులో డ్రగ్ డాన్ గా నటించే వీలుందని కథనాలొచ్చిన సంగతి తెలిసిందే.ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇప్పటికే రెడీ చేసారని కూడా గుసగుస వినిపిస్తోంది. నేపథ్య సంగీతాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించడంలో సందీప్ వంగా శ్రద్ధ గురించి తెలిసిందే...

## కరిష్మా తన్నా లేత గోధుమరంగు చీరలో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది



# 2027 లోనే సలార్ 2..?

ప్రభాస్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన సలార్ మొదటి పార్ట్ కమర్షియల్ గా బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఐతే కె.జి.ఎఫ్ రేంజ్ లో సినిమా రాలేదన్న టాక్ అయితే ఉంది. ప్రభాస్ లాంటి కటౌట్ కి తగిన సినిమానే అయినా సలార్ 1 ని ఎందుకో కె.జి.ఎఫ్ పైన ఉంచలేకపోయారు. ఐతే ప్రశాంత్ నీల్ కూడా ఇదే విషయాన్ని చెబుతూ సలార్ 2 నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని వెల్లడించాడు. సలార్ 2 కచ్చితంగా ఊహించిన దాని కన్నా భారీగా ఉండబోతుంది.ఐతే ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాతో పాటు హనుతో ఆల్రెడీ ఫౌజీని మొదలు పెట్టాడు. ఇక లైన్ లో సందీప్ వంగ స్పిరిట్ కూడా ఉంది. ప్రభాస్ తో కల్కి 2 సినిమా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ నుంచి చేయాలని నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నాడు. ఎలాగు ప్రశాంత్ నీల్ నెక్స్ట్ ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు కాబట్టి ప్రభాస్ ఈలోగా ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేసే అవకాశం ఉంది.

ఈ లెక్కన చూస్తే ప్రశాంత్ నీల్ ప్రభాస్ సినిమా 2026 కూడా కాదు 2027 లోనే సెట్స్ మీదకు వెళ్లేలా ఉంది. ప్రశాంత్ నీల్ కచ్చితంగా తారక్ సినిమా పూర్తి చేశాకనే అది ఉంటుంది. సలార్ 2 విషయంలో తన కమిట్మెంట్ ఐడియాలజీ ఏంటన్నది సలార్ 1 వన్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ తెలిపాడు. సో సలార్ 1 కన్నా సలార్ 2 చాలా పెద్దగా ఉండబోతుంది. ఐతే అది ఎలా ఉంటుంది అన్నది మాత్రం ఇప్పుడప్పుడే చెప్పడం కష్టం. సెట్స్ మీద ఉన్న ప్రభాస్ సినిమాల రిలీజ్ అంచనాలు చూస్తే ఈ ఇయర్ రాజా సాబ్ ఒక్కటే వచ్చే ఛాన్స్ కనబడుతుంది. స్పిరిట్ కన్నా ఫౌజీ ఎక్కువ స్పీడ్ గా షూట్ జరుగుతుంది. సో నెక్స్ట్ ఇయర్ సమ్మర్ ఫౌజీ రిలీజ్ ఉండొచ్చు. ఆ నెక్స్ట్ స్పిరిట్ లేదా కల్కి 2 వస్తుంది. ఇక స్పిరిట్ ని కూడా షూటింగ్ పూర్తి చేసి ఆ తర్వాత ప్రశాంత్ నీల్ తో సలార్ 2 కి డేట్స్ ఇస్తాడు. సో ఈ సినిమాలన్నీ పూర్తి చేసేదాకా రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎదురు చూడక తప్పదు.

